ప్రజాశక్తి
గురువారం 6 జూన్ 2024
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

వైసిపిలో అంతర్మథనం

- టిడిపికి కలిసొచ్చిన పొత్తు
- బందరు పార్లమెంట్‌లో కూటమి ఓట్లు 55.22 శాతం
- వైసిపికి 38.21 శాతం మాత్రమే
- గత ఎన్నికలతో పోల్చితే వైసిపికి గణనీయంగా తగ్గిన ఓట్లు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ప్రభుత్వ వ్యతిరేకతకు తోడు టిడిపి, జనసేన, బిజెపి మధ్య కుదిరిన పొత్తు బందరు పార్లమెంట్‌తో పాటు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థుల ఘన విజయానికి దోహదపడ్డాయి. బందరు పార్లమెంట్ ఫలితాన్ని పరిశీలించినప్పుడు ఈ విషయం తేటతెల్లం అవుతుంది. మరోపక్క ఘోరపరాభవంపై వైకాపాలో అంతర్మథనం సాగుతోంది. ఆ పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పలువరు పార్టీ పిరాయించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ ఎన్నికల్లో బందరు పార్లమెంట్‌లో టిడిపి, బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరికి 7,24,439 ఓట్లు పోలయిన వాటిల్లో 55.22 శాతం ఓట్లు వచ్చాయి. సమీప వైకాపా అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్‌కు 5,01,260 ఓట్లు పోలయిన వాటిల్లో 38.21 శాతం ఓట్లు వచ్చాయి. బాలశౌరికి 2,23,176 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. గత ఎన్నికల్లోల ఈ మూడు పార్టీలు విడివిడిగా పోటీ చేశాయి. ఈ నేపథ్యంలో టిడిపి అభ్యర్థి కొనకళ్ళ నారాయణకు 5,11,295 ఓట్లు, జనసేన అభ్యర్థి బండ్రెడ్డి రామకృష్ణకు 1,13,292 ఓట్లు, బిజెపికి 6,462 ఓట్లు వచ్చాయి. మూడు పార్టీల ఓట్లు కలిపితే 6,31,049 ఓట్లు వచ్చాయి. గత ఎన్నికల్లో మూడు పార్టీలకు కలిపి వచ్చిన ఓట్లకన్నా 93, 390 ఓట్లు అదనంగా వచ్చాయి. కూటమి పార్టీల మధ్య ఓట్లు బదిలీతో పాటు ప్రభుత్వ వ్యతిరేకత గాలులు బలంగా ఉండటంతో అదనపు ఓట్లు వచ్చాయని పార్టీ నేతలు విశ్లేషిస్తున్నారు.

వైసిపికి గణనీయంగా తగ్గిన ఓట్లు

గత సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాకు 5,71,436 ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో వైకాపా ఓట్లు 5,01,292కు తగ్గిపోయాయి. 70,144 ఓట్లు కోల్పోయింది. ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రతతో భారీ సంఖ్యలో ఓట్లు తగ్గిపోయాయి. ఘోర పరాజయం పాలవ్వడంతో వైకాపా నేతల్లో అంతర్మదనం మొదలైంది. పరాజయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఓటమికి కారణాలను విశ్లేషించుకుంటున్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీ సర్పంచులుగా, ఎంపిటిసి, జడ్పీటీసి సభ్యులుగా మెజార్టీ స్థానిక సంస్థల్లో వైకాపా చెందిన ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యారు. సార్వత్రిక ఎన్నికలకు ముందే పెనమలూరు అసెంబ్లీ పరిధిలో పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా ఎండగట్టడంతో సర్పంచులు గుర్రుగా ఉన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో రాష్ట్రంలోనూ, జిల్లాలోనూ పార్టీ ఘోర పరాజయం పాలవ్వడంతో వీరిలో అత్యధికులు పార్టీ పిరాయించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్‌కు భారీగా పెరిగిన ఓట్లు

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 12,284 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని ఇండియా వేదిక పార్టీలు బలపరిచాయి. దీంతో ఓట్లు 31,825 ఓట్లు వచ్చాయి. గత ఎన్నికలతో పోల్చుకుంటే 19,541 ఓట్లు పెరిగాయి.

స్తంభించిన పాలన

చెత్త కుప్పలతో అధ్వానంగా మారిన పారిశుధ్యం

- ఎన్నికల కోడ్ పేరుతో ఎక్కడి సమస్యలు అక్కడే
- అతిసార, కలుషిత నీరు, పారిశుధ్యంతో ప్రజలు అవస్థలు

ప్రజాశక్తి-విజయవాడ

సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. ఫలితాలు కూడా వచ్చాయి. ఎవరు విజయమో...ఎవరు ఓటమో తేలిపోయింది. ఎన్నికలకు సంబంధించి నగర కమిషనర్ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంనకు రిటర్నింగ్ అధికారి (ఆర్ఒ) గా బాధ్యతలను పర్యవేక్షించారు. అలాగే ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు, దిగువ స్థాయి సిబ్బంది వందల సంఖ్యలో వారాల తరబడి రాత్రింబవళ్లు కష్టించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను పూర్తి చేశారనే క్రెడిట్ అటు రాజకీయపక్షాల నుంచి ఇటు నియోజకవర్గం ప్రజల నుంచి వచ్చింది. అయితే నెలల తరబడి ఎన్నికల ప్రక్రియలో కొనసాగడంతో పాలనా పరమైన అంశాల్లో అప్పటికప్పుడు నిర్ణయాలు చేసే పరిస్థితి లేక, ఒక వేళ అవకాశం ఉన్నా కానీ దృష్టి కేంద్రీకరించే సమయం లేకపోవడం, నిధులు సమస్య, ఎన్నికలు నిబంధనలు తదతర కారణాలతో పాలకవర్గం, అధికారులు నగరపాలనను పూర్తిగా వదిలేశారనడానికి నగరంలో సమస్యలు తిష్ట వేశాయి. అతిసార మృతుల ఘోష, కలుషిత నీరు, లోపించిన శానిటేషన్, స్తంభించిన పాలనతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో విజయవాడ నగరపాలక సంస్థ పాలనా తీరును గాడిలో పెట్టాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉంది.

నలుపు రంగుతో మడ్డిగా వస్తున్న మున్సిపల్ నీరు

ఎన్నికల కాలంలో నగరపాలక సంస్థ పాలకవర్గంతో పాటు అధికారులు పూర్తిగా వాటిపై దృష్టి సారించకపోవడంతో నగరపాలన స్తంభించిపోయింది.ఏదేని అవసరం కోసం ప్రజలు విఎంసి కార్యాలయానికి వస్తే కనీసంగా నా అనే నాథుడే లేకపోగా...అర్జీని స్వీకరించే పరిస్థితి లేకుండా పోయింది. సమస్యలపైదృష్టి సారించడంతో పాటు నిధులు వెచ్చించి, ఖర్చు చేసే విషయంలో...అధికారులను, ఉద్యోగులను క్షేత్ర స్థాయికి పంపించి సమస్యలను పరిష్కరించమని చెప్పగలిగే పరిస్థితి అటు పాలకవర్గంలో, ఇటు అధికారుల్లో లేకుండా పోయింది. ముఖ్యంగా నగరంలో అతిసార బారిన పడి మొగల్రాజపురం, పాయకాపురం, కండ్రిక, రాధానగర్, ప్రజాశక్తి నగర్ తదితర ప్రాంతాల్లో మంచినీరు కలుషితమై...వాంతులు, విరోచనాలతో రోజుల తరబడి ప్రభుత్వ, ప్రయివేటు వైద్యశాలల్లో నేటికీ అనేక మంది చికిత్స పొందుతున్న పరిస్థితి లేకపోలేదు. అతిసార బారిన పడి మొగల్రాజపురం, కండ్రిక ఏరియాల్లో తొమ్మిది మంది వరకు మృతిచెందడం (మిగతా 2లో)

మున్సిపల్ పైపులైన్ల దుస్థితి

ఎన్నికల సామాగ్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

ఎన్నికల సామాగ్రి భద్రం

ప్రజాశక్తి-విజయవాడ

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఎన్‌టిఆర్ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తికావడంతో జిల్లా ఎన్నికల అధికారి మార్గనిర్దేశంతో అధికారులు ఎన్నికల సామగ్రిని భద్రపరిచే కార్యకలాపాలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లోని ప్రత్యేక గోదాములో ఎన్నికల్లో ఉపయోగించిన స్టాట్యుటరీ కవర్స్, ఫారాలు, రిజిష్టర్లు వంటి ఇతర ఎన్నికల సామగ్రిని భద్రపరిచే కార్యక్రమాన్ని కలెక్టర్ డిల్లీరావు అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయినందున ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల సామగ్రి, ఎన్నికల ఇతర సామగ్రిని సురక్షితంగా భద్రపరచడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎం, వీవీప్యాట్‌లను పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా మార్గదర్శకాల మేరకుగొల్లపూడిలోని ప్రత్యేక గోదాములో భద్రపరుస్తున్నట్లు తెలిపారు. ఇతర సామగ్రిని కూడా సురక్షితంగా భద్రపరుస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వెల్లడించారు.

పారిశ్రామిక అభివృద్ధే లక్ష్యం

కొల్లు రవీంద్ర

... వార్త 7లో

బిసిలను ఆదరించని మైలవరం

... వార్త 8లో

లోకేష్ ఇంటికి బారులు తీరిన ప్రజలు

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా గెలుపొందిన నారా లోకేష్ ఇంటికి మంగళవారం ప్రజలు బారులు తీరారు. తాడేపల్లి, దుగ్గిరాల, మంగళగిరి మండలాల నుంచి ఆ పార్టీ అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చి ఆయనకు అభినందనలు తెలిపారు. ముఖ్యకార్యకర్తలను ఆయన పేరుపేరున పిలిచి కృతజ్ఞతలు చెప్పారు. పెద్దసంఖ్యలో అభిమానులు తరలిరావడంతో అమరావతి కరకట్ట ప్రాంతంలో జనసందడి నెలకొంది.

మనోహర్‌కు అభినందనల వెల్లువ

ప్రజాశక్తి - తెనాలి

సార్వత్రిక ఎన్నికలలో ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ ను వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు అభినందించారు. బుధవారం బోస్ రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో మనోహర్ అంగలకుదురుకు చెందిన గణేష్ యూత్ బందం కలిసింది. ఆయన విజయంపై హర్షం వ్యక్తం చేసింది. గజమాలతో మనోహర్ ను సత్కరించారు. గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, శరణు గిరి, కనగాల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆటోనగర్ అసోసియేషన్ బృందం కూడా మనోహర్‌ను అభినందించింది. మనోహర్, పవన్ కళ్యాణ్ చిత్రాలతో కూడిన భారీ కేక్ ను ఏర్పాటు చేసి మనోహర్ తో కట్ చేయించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్ తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షులు చుక్కపల్లి శివనాగేశ్వరరావు, కార్యవర్గం పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

స్తంభించిన పాలన

జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కూడా తీవ్ర సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. డయేరియా బారిన పడిన వారిని కానీ, మృత్యువాతపడిన బాధిత కుటుంబ సభ్యులను కనీసంగా పరామర్శించడం, వైద్యం అందించడం, వారి కుటుంబాలను ఆదుకునే విషయంలో నగరపాలక సంస్థ పాలకవర్గంతోపాటు అధికారులు ఘోర వైఫల్యం చెందారని విపక్షాలతోపాటు ప్రజాసంఘాలు, పౌర వేదికలు, బాధిత కుటుంబాల ప్రజలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అయినా అధికారపక్షంలో కానీ, అధికారుల్లో ఎటువంటి చలనం లేకపోవడంతో చివరకు సిపిఎం బాధితులను కలుపుకొని మొగల్రాజపురంలో ధర్నా నిర్వహించి, డయేరియా మృతులకు రూ. 25 లక్షల చొప్పున, అలాగే డయేరియా రోగులకు రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని, వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాద్, స్థానిక నాయకులు డిమాండ్ చేయడం తెలిసిందే. ఇదే సమస్యపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మొగల్రాజపురం ఏరియాలోని డయేరియా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, బాధిత కుటుంబ సభ్యులను అన్నివిధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డయేరియాతో పాటు పలు రకాల సమస్యలపై దృష్టి సారించాలనే ఆలోచన, అవసరం ఉన్నా కానీ ఆచరణలో అమలు పరచడం లేదు. అనేక సమస్యలు ఎదురు చుస్తున్నాయి. వాటితో ప్రజలు సతమతమవుతున్నారు. అత్యవసర సర్వీసులతో పాటు దీర్ఘకాలిక పనులు ఎక్కడికక్కడ తిష్టవేశాయి. వీటన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాల్సి ఉంది. ఎన్నికల కోడ్ నిబంధన కూడా తొలగిపోయింది. అవసరమయితే ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించి, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై రాజకీయాలకతీతంగా చర్చించి, వాటిని పరిష్కరించే దిశగా అధికారపక్షం దృష్టి సారించాలని నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కృష్ణానది ప్రకాశం బ్యారేజి వద్ద నీరు అడుగంటి, హెడ్ వాటర్ వర్క్సులోకి వచ్చే పాచి (ఆల్గే) పట్టిన నీటిని సరిగా శుద్ధి చేయకుండా ఆయా ఓవర్ హెడ్ ట్యాంక్‌లకు పంపించి, అక్కడి నుంచి పైపుల ద్వారా నీటి కుళాయిలకు సరఫరా చేస్తుండటం, సరిగా క్లోరినేషన్ లేక, శిథిలావస్థకు చేరిన మంచినీటి పైప్‌లైన్లు లీకేజిల్లోకి డ్రైనేజి మురుగునీరు కలిసి కలుషిత నీరు సరఫరా అవుతుండటంతో నగరంలోని పలు ప్రాంతాల ప్రజలు డయేరియా బారిన పడ్డారు. మొగల్రాజపురం, కండ్రిక ప్రాంతమే గాకుండా వన్‌టౌన్‌తో పాటు తూర్పు నియోజకవర్గంలోని కృష్ణలంక తదితర ప్రాంతాల్లో కలుషితనీరు, దుర్వాసనతో ఉన్న నీరు సరఫరా చేస్తుండటం, చేసిది లేక పేద ప్రజలు వాటినే సేవిస్తుండటం, పలురకాల వ్యాధుల బారిన పడుతున్నారు. నిన్నా..మొన్నటి వరకు కలుషి నీటితో పాటు తీవ్రమైన ఎండల ప్రభావానికి వందల సంఖ్యలో ప్రజలు అతిసార బారిన పడ్డారు. వారాల తరబడి క్లాప్ ఆటో డ్రైవర్లు నగర వ్యాప్తంగా 225 మంది సమ్మెలో ఉండటం, వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోవడంతో చెత్త తరలింపు ప్రక్రియ నిలిచిపోయింది. ఆయా డివిజన్లలో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. వెహికల్ డిపోలో ఉన్న అరకొర వాహనాలను రోడ్డు మీదకు తీసుకొస్తున్నా సరైన మరమ్మతులు లేక ఆ వాహనాలు పూర్తి స్థాయిలో వినియోగంలో లేకపోవడంతో చెత్త తరలింపు ప్రక్రియ అధికారులకు తలనొప్పిగా మారింది. అంతేగాక బ్రేక్ పడిన అభివృద్ధి పనులను ట్రాక్ పైకి తీసుకురావాలి. నిధుల సమస్య వెంటాడుతూనే ఉంది. సంబంధిత కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు లేదు. తాత్కాలిక సమస్యలతో పాటు దీర్ఘకాలిక సమస్యలపై అధికారపక్షంతో పాటు అధికారులు దృష్టి సారించాలని పౌర సంక్షేమ సంఘం, పౌర వేదికలు డిమాండ్ చేస్తున్నాయి.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ

పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నగరంలోని కలెక్టరేట్లో గుడ్డ, నారతో చేసిన పర్యావరణహిత సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని అరికట్టాలన్నారు. గుడ్డ, నారతో చేసిన సంచులనే వాడాలన్నారు. ప్రతిఒక్కరూ పర్యావరణహిత జీవన శైలి అలవర్చుకోవాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ భావితరాలకు కాలుష్య రహిత

వాతావరణం అందించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ వి.శ్రీనివాసరావు, కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు: ప్రభుత్వ ప్రాంతీయ గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో బుధవారం పిల్లలకు కథలు చెప్పారు. అనంతరం చిత్రలేఖనంలో మెళకువలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంధాలయాధికారి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

Before The Andhra Pradesh Co-operative Tribunal Court at Vijayawada
OA.No.2/2024

Between:
Mangalagiri Punna ....Appellant
And
Deputy Registrar/Officer on Special Duty
The A.P State Co-op Bank Ltd and
2 others ....Respondants

Respondant No.3
Polimeru Venkata Ramana Murthy
S/o P.Venkata Raju, D.No.11-28-1/4,
Ganganamma Street, Mallikharjunapet,
Vijayawada-1.

పై నెంబరు అప్పీలులో 3వ రెస్పాండెంట్ అయిన మీకు పై అప్పీలు నోటీసులు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు పిటీషను సంగతులు తెలియచేయ వలసినదిగా శ్రీ కోర్టువారు ఆదేశించి యున్నారు. కావున ది.14-06-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెను లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా:ది.14-06-2024
విజయవాడ,
30-05-2024

B.Surya Narayana Kumar,
B.Com., B.L., (BSNK)
BSNK LAW ASSOCIATES,
#32-25-104, 1st Floor, O-1,
Classic Towers, Ratnamamba Street,
Moghalrajpuram, Vijayawada-520010,
Cell:9848017859, 0866-7968788

దావా సమను
మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.ఎస్. 175/2023

శ్రీ కుక్కల అప్పయ్య @ అప్పన్న మరియు యిద్దరు ...వాదులు
మరియు
శ్రీ మరీదు రమేష్ మరియు యిద్దరు ...ప్రతివాదులు

2వ ప్రతివాది:
శ్రీ. మరీదు సురేష్, తండ్రి: వెంకయ్య, హిందువు, ప్రైవేటు ఉద్యోగి, 35 సంవత్సరములు, తెల్లదేవరపల్లి, విస్సన్నపేట మండలం, ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు సివిల్ కోర్టు పరిధి.

పై నెంబర్ దావాలో 2వ ప్రతివాది అయిన మీ యొక్క హాజరు నిమిత్తం పలుమార్లు కోర్టు ద్వారా యున్నూ, రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా యున్నూ వాయిదాలు తెలియపరుస్తూ దావాలో సమన్లు పంపిననూ, మీకు అమలు కానందున, ప్రత్యామ్నాయ మార్గము ద్వారా సమను జారీ చేయవలసిందిగా కోరుతూ వాది పిటీషన్ దాఖలు చేయగా కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తం ప్రత్యామ్నాయ పద్దతిలో అనగా పత్రికా ముఖంగా మీకు సమను జారీ చేయవలసిందిగా ఉత్తర్వులు యిచ్చి యున్నారు. కావున పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తం తిరువూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి వారి కోర్టు (జూనియర్ డివిజన్) ఎదుట ది. 24-06-2024 వ తేదీన ఉదయం గం. 10-30 ని. లకు వాయిదా వుండి యున్నందున. సదరు తేదీన కోర్టు వారి ఎదుట మీరు గాని, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలియజేసుకొన వలయును. లేని యెడల మీ పరోక్షమున సదరు పిటీషను పర్యవసానం తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(కోర్ట్ వారి అనుమతి తో ప్రచురించడమైనది)

తిరువూరు,
ది.04-06-2024.

ఇట్లు
మోదుగుమూడి శ్రీనివాస రావు, ఎం.ఏ., బి.యల్,
న్యాయవాది,
శాంతి నగర్, తిరువూరునగర పంచాయతీ,
ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్
సెల్: 98852 92197

నోటీసు
మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ. 65/2023 ఇన్ ఓ.ఎస్. 175/2023

శ్రీ కుక్కల అప్పయ్య @ అప్పన్న మరియు యిద్దరు ...పిటిషనర్
మరియు
శ్రీ మరీదు రమేష్ మరియు యిద్దరు ...రెస్పాండెంట్లు

2వ రెస్పాండెంటు:
శ్రీ. మరీదు సురేష్, తండ్రి: వెంకయ్య, హిందువు, ప్రైవేటు ఉద్యోగి, 35 సంవత్సరములు, తెల్లదేవరపల్లి, విస్సన్నపేట మండలం, ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు సివిల్ కోర్టు పరిధి.

పై నెంబర్ పిటిషను లో పిటిషనర్, పిటిషను షెడ్యులు దాఖలా భూమిని యితరులకు బదలాయించుటకు వీలు లేకుండా నిరోధించ వలసిందిగా కోరుతూ, పిటిషను దాఖలు చేయగా, సదరు పిటిషను లో 2వ రెస్పాండెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం పలుమార్లు కోర్టు ద్వారా యున్నూ, రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా యున్నూ వాయిదాలు తెలియపరుస్తూ పిటిషను లో నోటీసులు పంపిననూ, మీకు అమలు కానందున, ప్రత్యామ్నాయ మార్గము ద్వారా నోటిసు జారీ చేయవలసిందిగా కోరుతూ పిటిషనర్ /వాది పిటీషన్ దాఖలు చేయగా కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తం ప్రత్యామ్నాయ పద్ధతిలో అనగా పత్రికా ముఖంగా మీకు నోటీసు జారీ చేయవలసిందిగా ఉత్తర్వులు యిచ్చి యున్నారు. కావున పై నెంబరు పిటీషనులో మీ హాజరు నిమిత్తం తిరువూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి వారి కోర్టు (జూనియర్ డివిజన్) ఎదుట ది. 24-06-2024 వ తేదీన ఉదయం గం. 10-30 ని. లకు వాయిదా వుండి యున్నందున. సదరు తేదీన కోర్టు వారి ఎదుట మీరు గాని, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలియజేసుకొన వలయును. లేని యెడల మీ పరోక్షమున సదరు పిటీషను పర్యవసానం తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(కోర్ట్ వారి అనుమతి తో ప్రచురించడమైనది)

తిరువూరు,
ది.04-06-2024.

ఇట్లు
మోదుగుమూడి శ్రీనివాస రావు, ఎం.ఏ., బి.యల్,
న్యాయవాది,
శాంతి నగర్, తిరువూరునగర పంచాయతీ,
ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్
సెల్: 98852 92197

నోటీసు
మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ. 64/2023 ఇన్ ఓ.ఎస్. 175/2023

శ్రీ కుక్కల అప్పయ్య @ అప్పన్న మరియు యిద్దరు ...పిటిషనర్
మరియు
శ్రీ మరీదు రమేష్ మరియు యిద్దరు ...రెస్పాండెంట్లు

2వ రెస్పాండెంటు:
శ్రీ. మరీదు సురేష్, తండ్రి: వెంకయ్య, హిందువు, ప్రైవేటు ఉద్యోగి, 35 సంవత్సరములు, తెల్లదేవరపల్లి, విస్సన్నపేట మండలం, ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు సివిల్ కోర్టు పరిధి.

పై నెంబర్ పిటిషనులో పిటిషనర్, పిటిషను షెడ్యులు దాఖలా భూమిపై రెస్పాండెంట్లు జోక్యం కల్పించుకోకుండా నిరోధించవలసిందిగా కోరుతూ, పిటిషను దాఖలు చేయగా, సదరు పిటిషను లో 2వ రెస్పాండెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం పలుమార్లు కోర్టు ద్వారా యున్నూ, రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా యున్నూ వాయిదాలు తెలియపరుస్తూ పిటిషను లో నోటీసులు పంపిననూ, మీకు అమలు కానందున, ప్రత్యామ్నాయ మార్గము ద్వారా నోటిసు జారీ చేయవలసిందిగా కోరుతూ పిటిషనర్/వాది పిటీషన్ దాఖలు చేయగా కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తం ప్రత్యామ్నాయ పద్ధతిలో అనగా పత్రికా ముఖంగా మీకు నోటీసు జారీ చేయవల సిందిగా ఉత్తర్వులు యిచ్చి యున్నారు. కావున పై నెంబరు పిటీషనులో మీ హాజరు నిమిత్తం తిరువూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి వారి కోర్టు (జూనియర్ డివిజన్) ఎదుట ది. 24-06-2024 వ తేదీన ఉదయం గం. 10-30 ని. లకు వాయిదా వుండి యున్నందున. సదరు తేదీన కోర్టు వారి ఎదుట మీరు గాని, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలియజేసుకొన వలయును. లేని యెడల మీ పరోక్షమున సదరు పిటీషను పర్యవసానం తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(కోర్ట్ వారి అనుమతి తో ప్రచురించడమైనది)

తిరువూరు,
ది.04-06-2024.

ఇట్లు
మోదుగుమూడి శ్రీనివాస రావు, ఎం.ఏ., బి.యల్,
న్యాయవాది,
శాంతి నగర్, తిరువూరునగర పంచాయతీ,
ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్
సెల్: 98852 92197

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విజయవాడ బ్రాంచి ఆఫీసులు -
-బోడెమ్మ హోటల్ ప్రక్కన, బి ఆర్ పి రోడ్, 1 టౌన్.
-శ్రీ కృష్ణ నిలయం, బ్యాంక్ఆఫ్ బరోడా పైన, ఏలూరు రోడ్డు, గవర్నర్‌పేట.
- జమ్మిచెట్టు సెంటర్, మోడరన్ అకాడమీ కాలేజ్ ప్రక్కన, మొఘల్‌రాజపురం.
- # 43-144-5, ఫస్ట్‌ఫ్లోర్, పైపులరోడ్డు, రామాలయం గుడి ఎదురు, అజిత్‌సింగ్‌నగర్. ఫోన్ : 9121591614

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-06-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 346.79 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
VIJAYAWADA AREA CELL NO- 80088 12798

CHANGE OF NAME

I, ASUKA VIKAS GUPTA(old name) Resident of D.No.54-20/9-11, Flat No.401, Sri Towers, Timmarasu Street,Sri Nagar Colony,Vijayawada,NTR Dist,AP.My Name has been changed to **VIKAS GUPTA(new name)**.Hereafter my name is known as **VIKAS GUPTA.**

CHANGE OF NAME

I, PRIYA SOUMYA KORIVI(old name) W/o Korivi Sai Kishore Resident of D.No.23-27-8,Ranapratap Street, Satyanarayanapuram,Vijayawada,NTR Dist, AP. My Name has been changed to **PRIYA SOUMYA DEVINENI(new name) W/o Korivi Sai Kishore**.Hereafter my name is known as **PRIYA SOUMYA DEVINENI**

CHANGE OF NAME

I, NIKITA GUPTA(old name) Resident of D.No.54-20/9-11,Flat No.401, Sri Towers, Timmarasu Street,Sri Nagar Colony,Vijayawad-a,NTR Dist,AP.My Name has been changed to **NIKITHA GUPTA(new name)**.Hereafter my name is known as **NIKITHA GUPTA.**



కొల్లు రవీంద్రకు సత్కారం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : మచిలీపట్నం నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎన్డీయే కూటమి మచిలీపట్నం అభ్యర్థి కొల్లు రవీంద్రను రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, మచిలీపట్నం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ గజ మాలతో ఘనంగ సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, అడ్వకేట్, ఎర్నేని వేదం వ్యాస్,రాష్ట్ర పార్టీ కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్(నాగబాబు)లు అభినందనలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి-గన్నవరం : ఢిల్లీలో జరిగే ఎన్‌డిఏ సమావేశంలో పాల్గొనేందుకు టిడిపి అధినేత, జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీకి వెళ్లారు. పార్టీ నాయకులు, గెలుపొందిన అభ్యర్థులు వారికి స్వాగతం, వీడ్కోలు పలికారు. పవన్ కళ్యాణ్ తో పాటు ఆయన సతీమణి, కుమారుడు, ఉన్నారు. పోలీసులకి టిడిపి నాయుకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. టీడీపీ కార్యకర్తపై పోలీసులు దుర్భాషలాడిన నేపథ్యంలో వివాదం చోటుచేసుకుంది.

అల్లూరి స్ఫూర్తితోనే ప్రజాతీర్పు

ప్రజాశక్తి - గుడివాడ : స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర సాధన కోసం చేసిన పోరాటం వలె ఆయనను స్ఫూర్తిగా తీసుకొని చైతన్యవంతులై ఓట్లు వేయడం నేటి ప్రజా తీర్పు అని ఎన్టీఆర్ స్టేడియం జీవితకాల సభ్యులు, అల్లూరి సీతారామరాజు స్మారక కమిటీ నాయకులు వల్లభనేని లక్ష్మీ కష్ణ వరప్రసాద్ అభిప్రాయం వ్యక్తం చేశారు . బుధవారం స్థానిక కొత్త మున్సిపల్ ఆఫీసు రోడ్డు లో ఉన్న అల్లూరి విగ్రహానికి జిమ్ సభ్యులు అల్లూరి స్మారక కమిటీ సభ్యులు ఏకస్తులై గజమాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు స్మారక కమిటీ చైర్మన్ సాగిరాజు ఉదయభాస్కరరాజు, జిమ్ మిత్రులు బాబు మాస్టర్, పదిలం ఉదయ్ కుమార్, కేశగాని శ్రీనివాస్, రేలా నరేంద్రనాథ్, నాయుడు విజయభాస్కర్, ముత్యాల వెంకటేశ్వరరావు, నాయుడు వేణుబాబు. పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కౌంటింగ్ పూర్తి : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : కృష్ణాజిల్లాలో కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడడానికి కషిచేసిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి అభినందనలు తెలిపారు. పోలింగ్, కౌంటింగ్, కీలక బందోబస్తు విధుల్లో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి, కేంద్ర రాష్ట్ర బలగాలు, ఇతర శాఖల అధికారులకు కష్ణా జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు- 2024 ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటినుండి కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా కషిచేసిన జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి, కేంద్ర సాయుధ బలగాలకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించడం, సమయస్ఫూర్తిగా వారికి కేటాయించిన విధులు శక్తి వంచన లేకుండా నిర్వహించడం వల్లే ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను సజావుగా నిర్వహించగలిగామని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

మొక్కలు నాటుతున్న ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

గుడివాడలో మాట్లాడుతున్న అర్సిపి రెడ్డి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమాజంలో ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మచిలీపట్నం నగరంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఇంటిలోని ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షించాలని తెలిపారు. రానున్న భవిష్యత్తు తరాలకు తాగునీరు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యత ఏర్పడి సూర్య తాపం తగ్గి సకాలంలో వర్షాలు కురవడానికి దోహదం చేసినవారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్, న్యాయవాదుల సంఘం ప్రెసిడెంట్ బూరగడ్డ అశోక్ కుమార్, న్యాయవాది ముసలయ్య కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** పర్యావరణ పరి రక్షణకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని భారత్ ఎలక్ట్రానిక్ అడిషనల్ జనరల్ మేనేజర్ (రిటైడ్)డి కె అర్ కె రవి ప్రసాద్ అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుద వారం మచిలీపట్టణం లోని స్థానిక కె ఎన్ హెచ్ బాయ్స్ హాస్టల్ నందు జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా కష్ణా జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారులు షరీఫ్, సుజాత అతిధులు, అధికారుల చేతులు మీదుగా మొత్తం 200 మొక్కలు నాటారు. మైత్రీ ఫౌండేషన్ సభ్యులు, హాస్టల్ బాలురు కలిసి ర్యాలీ నిర్వహించి పర్యావరణంపై అవగాహన కల్పించి పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు అతిథులు, ప్రభుత్వ అధికారులు పర్యావరణ పరిరక్షణకు మైత్రీ ఫౌండేషన్ చేస్తున్న కషిని అభినందించారు. అనంతరం హైని స్కూల్ ఆవరణలో మిలిటరీ జవాన్లు తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హైని సంస్థల అధ్యక్షులు లింగం మోజెస్, నోబుల్ సంస్థల ట్రెజరర్ మనిలాల్, మైత్రీ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు ఎ ఆర్ కె వరప్రసాద్, అధ్యక్షులు కె వేణు కుమార్ మరియు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** మన భూమి మీద సుమారు 40 శాతం వరకు చెట్లు అధిక స్థాయిలో ఉన్నాయని వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని సిపిఎం గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్ .సి. పి .రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ కాలుష్యం బాగా పెరిగిపోతున్నందు వల్ల చెట్లను నాటి ఆయువు పోయాలన్నారు. తద్వారా జీవన మనుగడకు, పశుసంపదలకు ప్రాణాధారంగా నిలుస్తాయని చెప్పారు. 1970లో 16వ పర్యావరణ ప్రపంచ దేశాల సమ్మిట్‌లో ఒక ప్రణాళికని ఆమోదించడం జరిగిందని, ఈ ప్రణాళిక ద్వారా భూమి మీద గాలి నీరు చెట్లు పరిరక్షించాలని అలాగే మొక్కలను పెంచాలని నిర్ణయించారు. ఫ్యాక్టరీలో నుంచి వచ్చేటువంటి విషవాయువులను ,వ్యర్థాలను బయట వదలరాదని కొంతమంది వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు సిహెచ్ సుబ్రమణ్యం, ఐద్వా కార్యదర్శి పి రజిని, ఎస్‌ఎఫ్ఐ కార్యదర్శి సమీర్, సాహితీ స్రవంతి కన్వీనర్ ఎల్ సురేంద్ర, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ కెవి సుబ్బారావు, రూప, ఏ. వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు , వీరభద్ర రావు, ఆంజనేయులు, మోహన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్‌ను కలిసి అభినందనలు తెలియజేస్తున్న కృష్ణాజిల్లా పూర్వ కలెక్టర్ లక్ష్మీకాంతం, కుటుంబ సభ్యులు

బుద్ధప్రసాద్ విజయంతో సంబరాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం టిడిపి, బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ అత్యధిక బాట్ల మెజారిటీతో విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు బుధవారం సంబరాలు జరుపుకున్నారు. రాజీవ్ సెంటర్లో నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీ ఫోటోలకు పాలాభిషేకం చేసి భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మేడికొండ విజయ్, నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ, ఘంటసాల రాజమోహన్రావు, జనసేన నాయకులు గుడివాక శేషుబాబు, టిడిపి నాయకులు బండే శ్రీనివాసరావు, బండి రాఘవ, బచ్చు రఘునాథ్ తోపాటు పెద్ద సంఖ్యలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బుద్ధ ప్రసాదును శుభాకాంక్షలు తెలిపిన మాజీ కలెక్టర్

మండలి బుద్ధ ప్రసాద్ కి జిల్లా మాజీ కలెక్టర్ బి లక్ష్మీకాంతం శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం సాయంత్రం బుద్ధ ప్రసాద్ నివాసానికి లక్ష్మీకాంతం కుటుంబ సభ్యులతో కలిసి ఇచ్చి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు భాషాభివద్ధికి నిరంతరం కషి చేస్తున్న బుద్ధ ప్రసాద్ అవనిగడ్డ నియోజకవర్గం నుండి నాలుగోసారి శాసనసభ్యునిగా గెలుపొందడం అభినందనీయమన్నారు. గతంలో బుద్ధ ప్రసాద్ శాసనసభ్యునిగా ఉన్న కాలంలో తాను జిల్లా కలెక్టర్గా పనిచేశానని, ఆ సమయంలో నియోజకవర్గంలో బుద్ధ ప్రసాద్ ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. అభివద్ధి కాముకులు నిరంతర శ్రామికులు అయినా మండలి బుద్ధ ప్రసాద్ గెలుపు నియోజకవర్గం అని లక్ష్మీకాంతం తెలిపారు. **ప్రజాశక్తి-కోడూరు :** అవనిగడ్డ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ ను రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు, కృష్ణా జిల్లా బీసీ సేన అధ్యక్షులు, టిఎస్ఆర్ గ్రూప్ చైర్మన్, సినీ నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియ జేశారు. భారీ చిత్రపటాన్ని బుద్ధ ప్రసాద్‌కు అందజేసి ఖడ్గం ఇచ్చి, కిరీటం పెట్టి అభినందనలు తెలిపారు. మండలి బుద్ధ ప్రసాద్ గెలుపుతో అవనిగడ్డ నియోజకవర్గం అభివద్ధిలో పరుగులు పెడుతుందని ఆయన అన్నారు. కోడూరు మండలానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు, టి.ఎస్.ఆర్ మిత్ర బందం పాల్గొన్నారు.

కోడూరు-అవనిగడ్డ రోడ్డు ప్రమాదకరం

పంట కాలువలోకి దూసుకెళ్లిన కారు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు-అవనిగడ్డ ప్రధాన రహదారిపై వాహనదారుల ప్రయాణం ప్రాణాలతో చెలగాటంలా మారింది. బుధవారం అవని గడ్డ నుంచి కోడూరు వస్తున్న కారు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి పంట కాలువలోకి దూసుకెళ్లింది. ఇటీవల కాలంలో జయపురం గ్రామం వద్ద ఇలాంటి ఘటనలు జరగడం ఇది మూడోసారి. అదష్టవశాత్తు ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం కోడూరు రహదారి నిర్మాణం మధ్యలోనే నిలిపివేయడంతో రోడ్డుపై కంకర రాళ్లు లేచిపోయి ప్రమాదకరంగా మారడంతో వాహనాలు అదుపుతపుతున్నాయి. దీనికి మరొక కారణం రహదారి బాగోలేదన్న విషయాన్ని మరిచి వాహనదారులు అతివేగంగా రోడ్డుపై ప్రయాణించడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని కోడూరు మండల ప్రజలు వాపోతున్నారు.

బుద్ధప్రసాద్‌ను కలిసి ఖడ్గం, కిరీటం అందజేసిన తిరుపతి శ్రీనివాసరావు, తదితరులు

8న చేప మందు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఉబ్బసం దగ్గు శ్వాసకోశ వ్యాధులకు మృగశిరకార్తె ప్రవేశం సందర్భంగా జూన్ 8 వ తేదీ శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఉచితంగా చేప మందును పంపిణీ చేయనున్నట్లు జనాబ్ హాజి హకీమ్ మొహమ్మద్ యూసఫ్ అలి మనుమలు మొహమ్మద్ మసూద్ అలి జిన్నా, మొహమ్మద్ మహమూద్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చేప మందును 1920వ సంవత్సరము నుండి జనాబ్ హాజి హకీమ్ మొహమ్మద్ యూసుఫ్ అలీ ప్రతి సంవత్సరం ఉచితంగా ఇస్తున్నారు. ఆయన 1996వ సంవత్సరంలో మృతిచెందడంతో ఆయన జ్ఞాపకార్థంగా 28 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఉచితంగా చేప మందును వారి మనుమలు పంపిణీ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం ఉబ్బసానికి చేప మందును మగశిర కార్తె రోజున ఉచితముగా ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. మృగశిర కార్తె జూన్ 8వ తేదీ శనివారం ఉదయం 7.15 నిమిషాలకు ప్రవేశిస్తుంది. చేప మందు పుచ్చుకొనేవారు శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకూ తీసుకోవచ్చని తెలిపారు. ఈ చేప మందు పంపిణీ తమ వంశస్తుల ద్వారా మొదలయ్యి నేటికీ 103 సంవత్సరాలు అయిందని వారు తెలిపారు. చేప మందు వేయించుకున్న వారు మూడుసార్లు తగ్గకుండా సంవత్సరానికి ఒకసారి చొప్పున, మూడు సంవత్సరాలు, వేయించుకోవాలని తెలిపారు. చేప మందుకు వచ్చే వాళ్ళు ప్రాణం ఉండే కోరమెను పిల్ల, లేక బురదమట్ట చేప పిల్లను తెచ్చుకోవాలని సూచించారు. వనమూలికలతో తయారు చేసిన మందును చేపకు పెట్టి మింగిస్తారు. చేపతో వేసుకొని వారికి, శాఖహారులకు మందు అనుపానంతో ఇస్తారు. చేప మందు వేయించుకున్న వారు జున్నుపాలు వాలగ చేప, బూడిద గుమ్మడికాయ, వంకాయ, గోంగూర దీర్ఘకాలం వాడకూడదని తెలిపారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించాలి : బొర్రా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ప్రత్యేక హోదా విభజన హామీలను సాధించాలని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు. జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన ఫలితాల్లో రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో గతంలో కంటే ఓటు శాతం పెంచుకున్న ఓటమి పాలయ్యారన్నారు. షర్మిల రెడ్డి ఎంపిగా గెలిచి, కొన్ని ఎమ్మెల్యే స్థానాలు గెలుస్తారని ఊహించిన ఫలితాలు భిన్నంగా వచ్చాయన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వేసి కాంగ్రెస్‌కు రావలిసిన ఓట్లు కూడా ఎన్‌డిఏ టిడిపి కూటమికి పడ్డాయి అని బొర్రా కిరణ్ అన్నారు. ఇండియా వేదిక అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ప్రధాని అయ్యి తన తొలి సంతకం మన రాష్ట్ర ప్రత్యేక హోదాపై పెట్టి, విభజన హామీలను అమలు చేసేవారన్నారు. కానీ అధికారంలోకి వచ్చే ఈ మోసపూరిత మోడీ ఈ హామీలను అమలు చేస్తాడా? ఇప్పుడు అధికారం చేజిక్కించుకోబోతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి ఈ హామీలను అమలు చేయాలని అడిగే దమ్ము ఉందా అని బొర్రా కిరణ్ అన్నారు. బిజెపికి 400 స్థానాలు వస్తాయని ఊహించినా కేవలం 240 కె పరిమితం అయి ఇండియా వేదిక స్థానాలు పెరిగాయన్నారు. గెలవలేకపోయినా రాబోయే రోజుల్లో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడి ప్రజలకు అండగా ఉంటామని బొర్రా కిరణ్ అన్నారు.

కేక్ కట్ చేస్తున్న నాయకులు

కూటమి విజయోత్సవాలు

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట స్థానిక టిడిపి మండల కార్యాలయంలో ఎన్డీఏ కూటమి భారీ ఘన విజయం సాధించిన శుభ సందర్భంగా కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్న కూటమి నాయకులు కార్యకర్తలు కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కలకు వెంకట నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నెక్కళపు శ్రీనివాసరావు టిడిపి మహిళా నాయకురాలు నాదెళ్ల నాగమణి తెలుగు యువత నాయకులు తుమ్మలపల్లి అనిల్ విస్సన్నపేట వాసవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పులపాక శ్రీనివాసరావు అప్పికట్ల కుమార్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ యాసిన్ లలితా రామకష్ణ, బద్రి, మురుగు ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకట సాయి హోటల్ తనిఖీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని మున్సిపల్ 20వ వార్డు కౌన్సిల్ సభ్యులు నోముల స్వప్న ఫిర్యాదు మేరకు బుధవారం మున్సిపల్ కమిషనర్ సిహెచ్.మల్లేశ్వరరావు ఆదేశాల మేరకు సామినేని ఉదయభాను మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో గల వెంకట సాయి టిఫిన్ అండ్ టి హోటల్‌ను శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.దుర్గాప్రసాద్, సచివాలయ శానిటేషన్ సిబ్బందితో తనిఖీ చేశారు. సదరు హోటల్‌లో కొన్ని ప్రదేశాలు అపరిశుభ్రంగా ఉండటం గమనించారు. ఈ హోటల్‌లో తినుబండారాలు తయారీ ప్రాంతంలో పరిశుభ్రతగా ఉంచాలని పలు సూచనలు - సలహాలు జరీ చేశారు. ప్లాస్టిక్ పేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ అనుసరించి ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వినియోగిస్తుండటంతో సుమారు 2 కేజీల క్యారీ బ్యాగులు సీజ్ చేసి రూ.1500లు అపరాధ రుసుం విధించారు. రాగల వర్షాకాలం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యగా బ్లీచింగ్, ఫినాయిల్ మొదలగు డిజ్ ఇన్ఫాక్టెంట్ స్టాక్ తగినంత ఉండేలా చర్యలు తీసుకొవాలని తెలిపారు. హెూటల్ లో పరిశుభ్రత విషయమై ఏదైనా ఫిర్యాదు వచ్చిన యెడల పురపాలక సంఘం వారు తగు చర్యలు తీసుకోవడమే కాకుండా వ్యాపార లైసెన్స్ రద్దు చేయనున్నట్లు హెచ్చరించారు.

పశు వైద్య వాహనం తనిఖీ

తనిఖీల్లో పాల్గొన్న అధికారులు

ప్రజాశక్తి - నందిగామ : మూగజీవాలకు ఇంటి వద్దనే మెరుగైన వైద్యమనే లక్ష్యంగా పశువులకు, పాడి రైతులకు అండగా సంచార పశు వైద్య వాహనాలు చాలా జయవంతంగా పని చేస్తున్నాయని సంచార పశు వైద్య వాహనాల రాష్ట్ర ఉన్నతాధికారి డాక్టర్ బగేష్ మిశ్రా, పిఎం.కలీం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. బుధవారం నందిగామ నియోజకవర్గంలో ఉన్న పశు వైద్య వాహనాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. వాహనంలో వైద్య పరికరాలు, లెబోరెటరీ సంబంధించిన పరికరాలు, పశువులకు తగిన మందులు అందుబాటులో ఉన్నవి లేనివి క్షుణ్ణంగా పరిశీలించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులతో పాటు నందిగామ పశు వైద్యులు పాల్గొన్నారు.

సౌమ్యకు ఘన స్వాగతం

బాణాసంచా పేల్చుతూ ర్యాలీ..

ప్రజాశక్తి - కంచికచర్ల : నందిగామ ఎంఎల్ఎగా విజయం సాధించి జిల్లా ఎన్నికల అధికారి నుండి ధృవీకరణ పత్రం అందుకుని నందిగామ వస్తున్న తంగిరాల సౌమ్యకు కంచికచర్ల మండలం పరిటాల వద్ద మంగళవారం రాత్రి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. బైక్‌లు, కార్లతో ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పరిటాల, కంచికచర్ల, కీసర గ్రామాల్లో సౌమ్య ప్రచార రథంపై నుండి ప్రజలకు విక్టరీ చూపిస్తు అభివాదం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. నందిగామ వరకు ర్యాలీ నిర్వహించారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న దశ్యం

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : సత్య వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో వెయ్యి మందికి ఉచిత మజ్జిగ వితరణ పంపిణీ చేశారు. బుధవారం సత్య వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా వెయ్యి మందికి మజ్జిగ వితరణ చేశారు. చలివేంద్రం వద్ద ప్రతిరోజు 30 నుంచి 40 క్యాన్లు కూలింగ్ వాటర్ బాటసారులకు మజ్జిగ వితరణ, కూలింగ్ వాటర్ పంపిణీ చేశారు. నిర్వాహకులు కోటి సూర్యం మాట్లాడుతూ ప్రతిరోజు స్వచ్ఛందంగా దాతలు వచ్చి ఈ కార్యక్రమాన్ని సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. దాతలు కూరపాటి పూర్ణ వారి ధర్మపత్ని వాసవి, అయ్యదేవర కమలమ్మ వారి కుమారుడు కోడలు మనవరాలు సహకారంతో మజ్జిగ వితరణ చేశారు.

వసంతను కలిసిన దుద్దుకూరి

ప్రజాశక్తి - నందిగామ : భారీ మెజారిటీలతో గెలిచిన మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్, నూజివీడు ఎంఎల్ఎ, మాజీ మంత్రి కెపి.సారథిలను గొర్రెల మేకల సంఘం జిల్లా అధ్యక్షుడు దుద్దుకూరి కృష్ణ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో గొర్రెల మేకల సంఘాలు బలోపేతం చేయాలని ఎంఎల్ఎలు దుద్దుకూరి కృష్ణకు సూచించారు. దుద్దుకూరి కృష్ణ మాట్లాడుతూ గొర్రెల మేకల కాపరుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

శ్రీరామ్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నూతన శాసనసభ్యులుగా ఎన్నికైన శ్రీరామ్ రాజగోపాల్‌ను బుధవారం టిడిపి నాయకులు, సానుభూతిపరులు, ప్రజలు, మహిళలు, అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. ఉదయం నుండి పెద్ద ఎత్తున అభిమానులు రాజగోపాల్ స్వగృహానికి విచ్చేసి పూలమాలలు బొక్కే లతో శుభాకాంక్షలు తెలిపారు.

గ్రంథాలయాల్లో పలు పోటీలు

విజేతలకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి - గంపలగూడెం: వేసవి శిబిరాన్ని పురస్కరించుకొని బుధవారం నాడు విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్ కార్యక్రమాలు నిర్వహించినట్లు పెనుగలను గ్రంథాలయ శాఖ ఇన్చార్జ్ శ్రీలత తెలిపారు. ఆయా పోటీల్లో విజేతలకు ప్రోత్సాహకాలు అందజేసినట్లు వివరించారు.

కొనసాగుతున్న గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరం

జగ్గయ్యపేట : పట్టణంలోని గ్రేడ్ 1 శాఖా గ్రంధాలయంలో బుధవారం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులచే పుస్తకపఠనం దేశనాయకుల జీవితచరిత్రలు, తదుపరి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు విచిత్ర వేషధారణలో భాగంగా చిన్నారులు చద్విన్, సుందర్ ఆర్మీ నేహ్రూగా చరణ్ సుందర్, భగతసింగ్-విజయ్, పెళ్ళికొడుకు-విద్యా కిరణ్, ఇంజనీర్ గా-హేమంత్, ఐఎఎస్ ఆఫీసర్‌గా వి.దీక్షిత్, యాంకర్‌గా లాస్య, న్యూస్ రీడర్, రిపోర్టర్‌గా గ్రహీత, వేషధారణలో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో కవి, ఉపాధ్యాయుడు దోసపాటి నాగేశ్వరరావు, గ్రంథాలయ అధికారి ఆలేటి ప్రభ సిబ్బంది శ్యామల, రమేష్, సత్యవతి, పాల్గొన్నారు.

జగ్గయ్యపేట గ్రంథాలయంలో

నీతికథలు

విజయవాడ : చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురం నందు వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులలో భాగంగా బుధవారం మొదటిగా విద్యార్థులచే నీతి కథలు చదివించి చెప్పించారు. తదుపరి రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ టి.సుబ్బన్న మేథమెటిక్స్‌లో శిక్షణ ఇచ్చారు. తదుపరి రిటైర్డ్ లెక్చరర్ బి.సావిత్రి, కె.కనక దుర్గ తెలుగు పద్యాలు, శ్లోకాల్లో శిక్షణ ఇచ్చారు. ఆర్.శ్రీనివాసులు జనరల్ నాలెడ్జ్, క్విజ్‌లలో శిక్షణ ఇచ్చారు. మే 15 నుండి జూన్ 5 వరకు విద్యార్థులు వేసవి విజ్ఞాన శిబిరంలో నేర్చు కున్న కొన్ని విషయాలు చెప్పించారు. గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ లెమన్ అండ్ స్పూన్, చెస్, క్యారమ్స్ తదితర ఆటల పోటీలు ప్రారంభించి నిర్వహించారు. ఆయన ప్రతి రోజూ చెస్ ఆడటం వలన జ్ఞానపక శక్తి, చురుకుదనం, ప్రణాళికా నైపుణ్యం, స్వీయ అవగాహన, ఏకాగ్రత పెరుగుతుందని, భయాందోళనలు తగ్గిస్తుందని, చిన్నతనం నుండి చెస్ ఆడటం అలవాటు చేసుకోవటం వల్ల ఉపయోగాలు గురించి వివరించారు. గురువారం డాన్స్, జనరల్ క్విజ్ పోటీలు నిర్వహించబడతాయని అన్నారు. ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు 20 రోజులుగా తాము నేర్చుకున్న అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను డి.గణపతి పర్యవేక్షించారు. గ్రంథాలయ అధికారి కె.రమాదేవి మాట్లాడుతూ గురువారం క్యారమ్ బోర్డ్, చదరంగం పోటీలు ఉంటాయని చెప్పారు. 7న బహుమతి ప్రదానం ఉంటుందన్నారు.

గంపలగూడెంలో...

వెనిగండ్లకు పలువురు అభినందనలు

కేక్ కట్ చేస్తున్న నాయకులు

వెనిగండ్లకు అభినందలు తెలుపుతున్న రావి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడలో వెనిగండ్ల రాము అనుకున్న విధంగా భారీ మెజార్టీని సొంతం చేసుకోవడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి ప్రజావేదిక కార్యాలయంలో గుడివాడ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచిన వెనిగండ్ల రామును మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో ప్రతి ఓటర్‌కు ధన్యవాదాలు తెలిపారు. గుడివాడను వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ తన గెలుపుకోసం అహర్నిశలు శ్రమించిన రావి వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

గుడివాడలో కొడాలి నానిపై 53 వేల మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటారని టిడిపి బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దారం నరసింహారావు అన్నారు. బుధవారం స్థానిక శ్రీనివాస సెంటర్‌లో విశ్వబ్రహ్మణ సంఘం, స్వర్ణకారులు సంఘాల ఆధ్వర్యంలో టిడిపి అధినేత చంద్రబాబు, వెనిగండ్ల రాములు ఎన్నికల్లో విజయదుందుభి సాధించినందుకు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. విశ్వబ్రహ్మణ సంఘం కార్యదర్శి కంచుమెదు వెంకటదుర్గాచారి, మాజీ సంఘ అధ్యక్షులు యలమర్తి కోటేశ్వరరావు, స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి మందారపు మోహనబ్రహ్మజీ, జిల్లా విశ్వబ్రహ్మణ యువజన సంఘం అధ్యక్షులు గానుగుల రాజా, నాయకులు పిచ్చేశ్వరరావు, జె.ఎస్.ఆర్ పాల్గొన్నారు.

పృథ్వీశ్వర స్వామిని దర్శించుకున్న బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని నడకుదురులోని ప్రాచీన శైవక్షేత్రం శ్రీ పృథ్వీశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం లక్ష మల్లెల పూజ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ విచ్చేయగా ఆయనకు దేవాదాయ శాఖ ఈఓ యార్లగడ్డ శ్రీనివాసు ఆధ్వర్యంలో వేద పండితులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్, శీలం అశ్వినీకుమార్ లు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవస్థానం అభివద్ధికర్త మండవ రవీంద్ర, ప్రముఖులు నాదెళ్ల శివరామకష్ణ, మాజీ సర్పంచ్ పరుచూరి సురేష్, ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ, నాదెళ్ల వెంకట నరసయ్య, నాదెళ్ల ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

దిడ్ల వీరరాఘవులకు ఘన నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల హద్రోగంతో ఆకస్మికంగా మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులకు పలువురు ఘన నివాళిఅర్పించారు. మండల పరిధిలోని అశ్వరావు పాలెం లో వీర రాఘవులు స్వగహం వద్ద ఆయన పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందే శ్రీరామ్ మూర్తి... వీరరాఘవులు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ పి లంకమ్మ ప్రసాద్, అవనిగడ్డ కు చెందిన జర్నలిస్టులు దిట్ల చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతగల నేతగా దివిసీమ ప్రజలకు సుపరిచితుడైన రాఘవులు ప్రజాసేవలో నిరంతరం ప్రయాణం చేసే న వ్యక్తిగా గుర్తింపు పొందిన నేతను కోల్పోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోవ గోవర్ధన్, అవనిగడ్డ జర్నలిస్ట్ లు కోట సుబ్బారావు, ఇమ్మిడిశెట్టి వెంకట్, ఎర్రంశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



దిడ్ల వీరరాఘవులకు నివాళులర్పిస్తున్న నాయకులు

'వర్ల' విజయం చారిత్రాత్మకం

ప్రజాశక్తి-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ ఏర్పాటైనప్పటి నుండి తూర్పు కృష్ణాలో ఎస్సీ నియోజకవర్గం నిడుమోలు ఏర్పడినప్పటి నుండి ఒక్క పర్యాయం కూడా తెలుగుదేశం పార్టీ విజయం సాధించ లేదు. అలాగే పామర్రు నియోజకవర్గం 2009లో ఎస్సీ నియోజకవర్గంగా ఏర్పడినప్పటి నుండి ఒక పర్యాయం కూడా టిడిపి గెలవలేదు. 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా డివై దాస్, 2014లో వైసీపీ ఎమ్మెల్యేగా ఉప్పులేటి కల్పన, 2019లో వైసిపి ఎమ్మెల్యేగా కైలే అనిల్ కుమార్ విజయం సాధించారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో పామర్రు నియోజకవర్గ ఎన్నికలలో వర్ల కుమార్ రాజా టిడిపి అభ్యర్థిగా సుమారు 29,690 ఓట్ల మెజార్టీతో వర్లకుమార్ రాజా విజయం సాధించారు. ఈసందర్భంగా వర్ల కుమార్ రాజాను పలువురు కలసి అభినందనలు తెలిపారు.

క్రమశిక్షణకు మారుపేరు 'రవితేజ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్'

ప్రజాశక్తి-కోడూరు : నర్సరీ నుండి 10వ తరగతి వరకు డిజిటల్ క్లాసులు నిర్వహిస్తు విశాలవంతమైన ఆట స్థలంలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో తమ విద్యాసంస్థను నడుపుతున్నట్లు కోడూరులోని రవితేజ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ చైర్మన్ కోట వెంకటేశ్వరరావు తెలిపారు. 2010వ సంవత్సరంలో విద్యాసంస్థను స్థాపించి నేటి వరకు ఎందరో విద్యార్థులను ఉద్యోగస్తులుగాను, వ్యాపారస్తులుగాను తీర్చిదిద్దిన ఏకైక విద్యాసంస్థ రవితేజ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అన్నారు. గౌరవ సలహాదారులు కోట వెంకట సుబ్బారావు, డైరెక్టర్ వల్లభనేని వరప్రసాద్ సారధ్యంలో నిరంతర పర్యవేక్షణలో విద్యా సంస్థ కొనసాగుతుందన్నారు. రవితేజ స్కూల్ ప్రిన్సిపాల్ కొరివి అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు, గేమ్స్, స్పోర్ట్స్, కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని మంచిర్యాంకర్లుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్లో బహుమతి గెలుచుకుని జిల్లా స్థాయిలో పలువురు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. కేరళ టీచర్స్ తో విద్యాబోధన చేపట్టడం వల్ల మారుమూల ప్రాంతం విద్యార్థులు అందరూ కూడా ఇంగ్లీష్‌లో అనర్గంగా మాట్లాడుతున్నారన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు డిస్ప్లిన్, కమ్యూనికేషన్ స్కిల్స్, కల్చరల్ ఆక్టివిటీస్ చేయిస్తూ ఏ రంగం విద్యార్థి ఆసక్తి ఎక్కువ కనపరుస్తున్నాడో ఆ విద్యార్థికి చదువుతోపాటు ఆ రంగంలో ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నట్లు తెలిపారు. స్కూల్‌లో ఆధునాతనమైన కంప్యూటర్ ల్యాబ్, చిన్నారులు ఇంటి వద్దనే ఉన్నట్లుగా అనిపించేలా ప్లే స్కూల్ నడుపుతున్న ఏకైక విద్యాసంస్థ రవితేజ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అని అన్నారు. దూర ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు.

చైర్మన్ కోట వెంకటేశ్వరరావు

విద్యార్థులతో అధ్యాపకబృందం

సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్)

ప్రీస్కూల్‌లో

యార్లగడ్డకు పలువురు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయం సాధించిన యార్లగడ్డ వెంకట్రావుకు పలువురు ప్రముఖులు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ న్యాయవాది కలపాల వెంకటరమణ.. యార్లగడ్డకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బసవ రావు, గన్నవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంభంపాటి హేమంత్ కోటేశ్వరరావు, న్యాయవాది నల్లమోతు రమేష్, గుండపనేని ఉమా వరప్రసాద్, నిడమర్తి బుజ్జా రావు, నల్లమోతు నాని,బట్టు ఋషి తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్లకు పుష్పగుచ్ఛం అందిస్తున్న బండి రామకృష్ణ

నాదెండ్లకు 'బండి' అభినందనలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : జనసేన పార్టీ పీఏసీ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెనాలి అసెంబ్లీ నియోజవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ బుదవారం తెనాలిలోని ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ బండిరామకృష్ణ పార్టీకి చేసిన సేవలపట్ల ప్రత్యేకంగా అభినందిస్తూ రావకృష్ణ లాంటి నాయకులు అరుదుగా ఉంటారని, పార్టీ అభివద్ధికి పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు అత్యంత ప్రీతి పాత్రుడయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బండివిజయ్, గడ్డంరాజు, పినిశెట్టివేణు, బండి కరుణాకర్, విష్ణు మొలకల యశ్వంత్, మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కొల్లు రవీంద్ర

చంద్రబాబును కలిసిన కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నుండి భారీ మెజార్టీతో గెలుపొందిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ఉండవల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 164 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న చంద్రబాబుకు రవీంద్ర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మచిలీపట్నం నియోజకవర్గ అభివద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ని కూడా రవీంద్ర మర్యాదపూర్వకంగా కలిసారు.

పలుచోట్ల పర్యావరణ దినోత్సవం

ఎంపి శివనాథ్‌ను కలిసిన బుద్ధా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టిడిపి మాజీ ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర జిల్లా ఇన్చార్జ్ బుద్ధావెంకన్న, ఆయన కుమారుడు బుద్ధా వరుణ్ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని కేశినేని శివనాథ్ నివాసంలో ఆయన్ను కలిసి ఎం.పి అనే అక్షరాలతో ప్రత్యేకంగా తయారు చేయించిన పూల బోకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. బుద్ధా వెంకన్న శాలువాతో కేశినేని శివనాథ్‌ను సత్కరించారు.

వేణుగోపాలుని దర్శించుకున్న కృష్ణ ప్రసాద్ దంపతులు

ప్రజాశక్తి - గంపలగూడెం : జిల్లాలో సుప్రసిద్ధ దేవాలయంగా పేర్కొంటున్న నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారిని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ దంపతులు దర్శించుకున్నారు. బుధవారం పురోహిత బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

కూటమి అభ్యర్థుల విజయోత్సవాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ :
రాష్ట్ర బీసీ నగరాల సాధికారిక కమిటీ రాష్ట్ర కన్వీనర్ మరుపిళ్ళా తిరుమలేష్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్‌డిఎ కూటమి అభ్యర్థుల విజయోత్సవ వేడుక ఘనంగా జరిగింది. వన్‌టౌన్ కొత్తపేట కోమల్ విలాస్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుమలేష్ మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా దీపావళి సంబరాల్లా విజయోత్సవ సంబరాలు జరుగుతున్నాయన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ చాలా నష్టపోయిందని నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివద్ధి దిశగా పురోగమిస్తుందన్నారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి విజయం సాధించిన కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అత్యంత మెజారిటీలతో గెలిపించిన ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోగంటి రామారావు, రాజు సోల్లంకి, బాయన శేఖర్ బాబు, మధు, పోతిన అచ్యుతరావు, రాంపిళ్ళా శ్రీనివాసరావు, పిళ్ళా శ్రీనివాసరావు, దాడి అప్పారావు, సుకాశి కిరణ్, అడ్డూరి ప్రకాష్, హరి, రాజు బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం,పైలా సోమినాయుడు, పోతిన బేసి కంటేశ్వరుడు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కొలికపూడికి సన్మానం

ప్రజాశక్తి - విస్సన్నపేట :
తిరువూరు నియోజకవర్గం టిడిపి బలపరిచిన కూటమి ఎమ్మెల్యేగా విజయం సాధించిన కొలికపూడి శ్రీనివాసరావును బుధవారం ఆయన నివాసానికి వెళ్లి బ్రాహ్మణ సంఘటన జాతీయ అధ్యక్షుడు నరసాపురం గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుడ్డయ్య) కలిశారు. ఆయన వెంట తెల్లదేవరపల్లి నాయకులు రాయల సుబ్బారావు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - భవానీపురం :
భవానీపురంలోని అప్ కాస్ట్ –సైన్స్ సెంటర్లో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ మైనం హుస్సేన్ ఆధ్వర్యంలో భవానీపురం రీజినల్ సైన్స్ సెంటర్‌లో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆప్కాస్టు మెంబర్ సెక్రటరీ డాక్టర్ వై.అపర్ణ హాజరై ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడదాము ప్లాస్టిక్కు నివారిద్దాము, పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదాలు తోటి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అందరూ మొక్కల నాటి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందరికీ విత్తనాలకు సంబంధించిన సీట్‌బాల్స్‌ను అందజేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ర్యాలీలు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి యూ.వి.సుబ్బారావు ఆదేశాల మేరకు విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటేషన్ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ర్యాలీలన్నిటిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా అనేక రోజులు పాటు పాఠశాలలో ప్లాస్టిక్‌ను నివారించేందుకు, నీటిని నిలవ ఉంచే కార్యక్రమాలు, వర్మీ కంపోస్టు తయారీ, ఈ వేస్ట్ సేకరించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం, మొక్కలను నాటడం, సోలార్ వ్యవస్థ గురించి తెలిపారు. విజయలక్ష్మి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఆప్కాస్టు దిల్లేశ్వరావు పలువురు అప్ కాస్ట్ తరపున రామకృష్ణ, సత్యనారాయణ, జిల్లా డీసీబీ సెక్రెటరీ ఉమరాలి, ఆ ప్రాంతపు ఎంఇఒ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడే బాధ్యత అందరిదీ

జగ్గయ్యపేట : పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జగ్గయ్యపేట జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రావణి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం జగ్గయ్యపేట ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపాక సుందర్రావు ఆధ్వర్యంలో మొక్కల్ని నాటారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చుని కాలుష్యాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ ఆంజనేయులు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పసుపులేటి సత్య శ్రీనివాసరావు, సీనియర్, న్యాయవాదులు వెంకట్రామయ్య, దామాల సంతోష్, దాసరి నాగేశ్వరరావు, కష్ణయ్య, కళావతి, గాంధీ, కరిసే రత్నబాబు తదితరులు పాల్గొన్నారు. స్థానిక రాంకో సిమెంట్స్ జయంతిపురం ఫ్యాక్టరీ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొక్కల పెంపకం గురించి పర్యావరణ పరిరక్షణ గురించి అందరికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవాత్సవ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్ ఎస్వీ ఆర్కే మూర్తి రావు, జి.ఎం ఎకౌంట్స్ అండ్ అడ్మిన్ ఫరూక్ మహమ్మద్, సీనియర్ డీ.జీ.ఎం హెచ్‌ఆర్ రామకష్ణ సాయి, ఇతర హెచ్‌ఓడిలు, యూనియన్ మెంబర్స్, సిబ్బంది పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చిల్లుకల్లులో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు, పీడీ ఆదేశానుసారం ప్రాజెక్టులో గల అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సీడ్ బాల్స్, కంపోస్టు ఎరువు తయారు గురించి, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ లక్ష్మి భార్గవి, ఎసిడిపిఒ నాగమణి, కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ ప్రభావతి సీనియర్ సైంటిస్ట్, ప్రాజెక్టులో స్టాఫ్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

పాఠశాలలో పర్యావరణ ప్రతిజ్ఞ

తిరువూరు : విద్యా శాఖ ఆదేశాల మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్లాస్టిక్ కవర్లు వినియోగించం అని, పర్యావరణ పరిరక్షణలో తాముకూడా భాగస్వాములవుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యా యులు వి.సాయిరాం, ఉపాధ్యాయులు ఎం. రాంప్రదీప్, ఎం.సాంబశివరావు, బి. రాము పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పెరటి మొక్కలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం కిచెన్ గార్డెన్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మార్కెండేయా బజార్ 12వ వార్డు 1వ సెంటర్ అంగన్వాడీ కేంద్రంలో నిమ్మా, మునగ, కరివేపాకు, కూరగాయ మొక్కలు నాటారు. బుధవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే తల్లులకు పెరటి మొక్కలను నాటడం యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త దుడకా సీతామహాలక్ష్మి, ఆయా టి.సాంబ్రాజ్యం, అంగన్వాడీ తల్లులు పాల్గొన్నారు.

ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో పర్యావరణ దినోత్సవాన్ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.మోతిలాల్ మొక్క నాటారు. కాలుష్య నివారణ తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని అయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిపి బడేమియా, సూపరింటెండెంట్ దుర్గారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకదాని.లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి షేక్. గౌసుద్దీన్, సీనియర్ న్యాయవాదులు అత్తునూరు ప్రభాకరరెడ్డి, నాళ్లా వెంకటసత్యనారాయణ, మేకల నాగేంద్రప్రసాద్, నాగుబండి రామకృష్ణ, పి. రామసీత, కె.రాంబాబు, సుభాని, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సీడ్ బాల్స్ తయారీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని 14 వార్డులోని 1, 2 అంగన్వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్, కూరగాయల వ్యర్థాలతో కంపోస్టు, సీడ్ బాల్స్‌ను అంగన్వాడీ టీచర్ చిన్నారులతో చెప్పి తయారీ చేయించారు. అనంతరం పిల్లలకు సీడ్ బాల్స్ పంపిణీ చేసి వారి ఇంటి వద్ద ఖాళీస్థలంలో వేయమని వివరించారు.

కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు అధికారులు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశాలతో కూడిన నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.పద్మలత, ఎంఇఒ 2 పి శ్యాంబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు పాఠశాల ప్రాంగణంలో మొక్కలతో పచ్చదనంతో నిండేలా విద్యార్థులు మొక్కలు నాటాలని సూచించారు.

మొక్కలు నాటిన అటవీ శాఖ అధికారులు

మన చుట్టూ ఉన్న అటవీ సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రామిరెడ్డి అన్నారు. కొండపల్లిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు అటవీశాఖ అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కత్రిమ యుగంలో వివిధ రకాల కాలుష్యంతో పర్యావరణం పూర్తిగా కలుషితమైందని దానివల్లనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదులవు తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దుర్గారావు, సత్తిబాబు, ఏబీవో సుధాకర్, కౌన్సిలర్ చుట్టూ కుదురు వాసు, టిడిపి నాయకులు మహమ్మద్ అప్సర్, షేక్ కాజా, ప్రకాష్, జమలయ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం అటవీ శాఖాధికారుల ఆధ్వర్యంలో

తిరువూరులో మొక్కలు నాటిన జడ్జి

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి

విజయవాడ : సత్యనారాయణపురంలోని ఏకేటిపిఎం ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన చుట్టూ ఉన్న పరిసర ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. బయాలజీ ఉపాధ్యాయులు శివ గారు మాట్లాడుతూ మనం ప్రతిరోజు ప్లాస్టిక్ వాడకాన్ని, వాడటం తగ్గించాలని దాని ద్వారా అనేక మందికి ప్రాణ హాని వాటిల్లుతుందని తెలిపారు. హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులైన డా.మామిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని తగ్గించాలని, దాని స్థానంలో గుడ్డ సంచులు వాడాలని, ఈ ప్లాస్టిక్ సంచులు భూమిలో కలిసిపోవాలంటే కొన్ని సంవత్సరాలు పడుతుంది. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, పర్యావరణ పరిరక్షణ మీద డ్రాయింగ్ కాంపిటీషన్, ఎస్సే రైటింగ్ నిర్వహించి గెలుపొందిన వారికి సొసైటీ తరఫున సర్టిఫికెట్, బహుమతులు ఇవ్వటం కూడా జరిగినది. హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ సహ అధ్యక్షులు డి.సురేష్ పాఠశాల ఉపాధ్యాయులు ప్రకాష్, భరత లక్ష్మి, రాధిక పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో

ప్రజాశక్తి - నందిగామ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నందిగామ మయూరి థియేటర్ సెంటర్అంగన్‌వాడీ కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ కె. సరళ, బండి దుర్గ ,తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలలో

ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్ 2, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి సంయుక్త సహకారంతో ఎస్ఆర్ఆర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, పీడీలు డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ యుగంధర్, డాక్టర్ కె ఆర్ జి శేషు కుమార్, డాక్టర్ నాగార్జున మరియు ఎన్టీఆర్ జిల్లా యువజన శాఖ మేనేజర్స్ పాల్గొన్నారు.

విజయవాడ అర్బన్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని పైలట్ సర్వీస్ స్టేషన్ నందు బుధవారం మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ ఆఫీసర్ కె.వర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలను పంపిణీ చేశారు.అనంతరం పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పైలట్ సర్వీస్ స్టేషన్ అధినేత ఎం.వి.వి. సత్యనారాయణ, మేనేజర్ కె.వెంకటప్పయ్య పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

పైలట్ సర్వీస్ స్టేషన్‌లో వేడుకలు

పారిశ్రామిక అభివృద్ధే లక్ష్యం : కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నాన్ని పారిశ్రామిక కరంగా అభివద్ధి చేయడమే తన లక్ష్యమని మచిలీపట్నం కూటమి అభ్యర్థిగా విజయం సాధించిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన విజయాన్ని అందించారాని ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు . ఇంత విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు మరియు నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్ననన్నారు. ఇంతటి ఘన విజయానికి కషిచేసిన పార్టీ నాయకులు కార్యకర్తలకు అలాగే జనసైనికులకు నాయకులకు బిజెపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్ననన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి,నియంతల వ్యవహరించిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. అలాగే గంజాయి లేని రాష్ట్రంగా తీర్చిదిద్దటమే తమ ముందున్న లక్ష్యమన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామన్నారు. అలాగే మచిలీపట్నం పారిశ్రామికంగా అభివద్ధి చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి కషి చేస్తానన్నారు. బందరు బీచ్ ను పర్యాటకంగా అభివద్ధి చేసేందుకు కషి చేస్తానన్నారు.అలాగే బందరు పోర్ట్ నిర్మాణ విషయంలో జరిగిన అక్రమాలను వెలికితీసి పూర్తి స్థాయి పోర్ట్ నిర్మాణానికి చర్యలు చేపడతాం అన్నారు.ఈ ఐదు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో ఎంతో మంది కార్యకర్తలు రక్త చిందించి నిలిచారని, ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని అన్నిటిని తట్టుకొని తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు . తనకు సంబంధం లేని హత్య కేసులో నన్ను అక్రమంగా ఇరికించి 50 రోజులు జైల్లో పెట్టించారని అధికార పార్టీ అక్రమాలు గమనించిన ప్రజలు నన్ను 50 వేల మెజారిటీతో గెలిపించారన్నారు. మాజీ ఉపసభాపతి టిడిపి రాష్ట్ర నాయకులు బూరగడ్డ వేదవ్యాస్ మాట్లాడుతూ చరిత్రలోనే ఈ ఎన్నికలు సువర్ణ అక్షరాలతో లికించబడతయాన్నారు. జనసేన నియోజక వర్గం ఇంచార్జ్ బండి రామకష్ణ మాట్లాడుతూ టీడీపీ జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా సమన్వయంతో పనిచేసి ఇంతటి ఘనవిజయాన్ని సాధించడం జరిగిందన్నారు ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి.బాబా ప్రసాద్,పార్టీ నగర అధ్యక్ష కార్యదర్శులు ఇలియాస్ పాషా, వెంకన్న, కార్పొరేటర్లు, దేవరపల్లి అనితా, రాము, సమత కీర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

కేశినేని చిన్ని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న తంగిరాల సౌమ్య

కేశినేని చిన్నిని కలిసిన సౌమ్య

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నియోజకవర్గ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య బుధవారం విజయ వాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీఆర్ భవన్ నందు విజయ వాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని ను నందిగామ ఎంఎల్ఎ తంగి రాల సౌమ్య మర్యాదపూ ర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు

గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : పుస్తక పఠనం ప్రతిఒక్కరూ అలవరుచుకోవాని ఉంగుటూరు గ్రంధా లయ శాఖాధికారి ఉప్పలపాటి చంద్రశేఖర్ అన్నారు. గ్రంధాలయ సంస్థ నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని గ్రంధాల యంలోని పిల్లలకు పుస్తక పఠనం, కథలు చదివించడం, మ్యూజికల్ చైర్, లెటర్ రైటింగ్ నేర్పించారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రేడ్ 3 శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులలో భాగంగా బుధవారం మొదటిగా విద్యార్థులచే పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, నీతి కథలు చెప్పించారు. అనంతరం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శాఖా గ్రంథాలయ ఆవరణలో విద్యార్థుల చేమొక్కలు నాటించి, అనంతరం విద్యార్థులకు పర్యా వరణం గురించి వివరించారు. అనంతరం తెలుగు,ఇంగ్లీష్ డిక్టేషన్ రాయించారు. హౌసీ, చెస్, క్యారమ్స్ ఆటల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారిని ఎం.వి.ఎస్.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరు మండలంలో...

చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

కృష్ణా నది ఒడ్డున ప్రకాశం బ్యారేజీ సమీపంలో చెత్తను తొలగిస్తున్న కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు అన్నారు. ఆ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కష్ణానది ఒడ్డున ప్రకాశం బ్యారేజీ సమీపంలోని కొవిడ్ పార్క్ వద్ద అమరావతి వాకర్స్ అండ్ రన్నర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి నది ఒడ్డున ఉన్న చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ వీ. నారాయణరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా సాంకేతిక వికాసం నేపథ్యంలో అనేక సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఆ క్రమంలో విలాస వస్తువుల నుంచి వచ్చే వివిధ వాయువులు లేదా ఇతర కాలుష్యాల నుంచి పర్యావరణానికి తీవ్రమైన ప్రమాదం వాటిల్లు తుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడంతో పాటుగా సాధ్యమైనంత వరకూ కాలుష్యాన్ని విడుదల చేసే వాటికి దూరంగా ఉండాలన్నారు. ప్రధానంగా నదీజలాలు కలుషితం కాకుండా అందరూ కషి చేయాలన్నారు. మంచినీరు కలుషితం కావటం వలన ఇటీవల నగరంలో అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. విద్యార్థులు వాటిపై ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమాన్ని కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ టీ విజయభాస్కర్ నిర్వహించారు. **ప్రజాశక్తి- నందిగామ :** పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఎన్టీఆర్ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి డి శేషయ్య పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నందిగామ కోర్టు ఆవరణలో నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి డి శేషయ్య మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని అరికట్టాల న్నారు. గుడ్డ. నారతో చేసిన సంచులనే వాడాలన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహిత జీవన శైలి అలవర్చు కోవాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించు కుంటూ భావితరాలకు కాలుష్య రహిత వాతావరణం అందించాల ని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద్రు బాబు విద్యా సాగర్, కార్యదర్శి అద్దంకి మని బాబు, న్యాయవాదులు మట్టా ప్రసాద్, బొందలపాటి రామకష్ణ, బాస్కరరావు, శర్మ, నారాయణ రావు, శర్మ, లాయర్ కరీముల్లా, గుర్రాల వెంకట రత్నం, కష్ణంరాజు, మహిళా న్యాయవిధులు పాల్గొన్నారు.

నందిగామ కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న జిల్లా జడ్జి డి శేషయ్య

సహకార సంఘానికి రాజీనామా

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని రాజవరం గ్రామ సహకార సంఘానికి ఆ సంఘ (పిఎసిఎస్) చైర్మన్ చిన్నపాటి శేషగిరిరావు బుధవారం రాజీనామా చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. జరిగిన ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో తమ ప్రభుత్వం వైసిపి ఓటమిపాలైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన పదవిని ప్రభుత్వం లేని సమయంలో పదవిలో కొనసాగడం దుర్వినియోగం అన్నారు.

బుద్దా వెంకన్నను కలిసిన మాజీ ఫ్లోర్ లీడర్ గుండారపు హరిబాబు

బుద్ధాను కలిసిన హరిబాబు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించిన సందర్భంగా ఉత్తరాంధ్ర ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న నివాసంలో బుధవారం వారిని కళ్ళే నాగేశ్వరరావు, మాజీ ఫ్లోర్ లీడర్ గుండారపు హరిబాబు మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సురక్షిత భూమిని భావితరాలకు అందిద్దాం : జడ్జి

ప్రజాశక్తి - గుంటూరు లీగల్: పర్యావరణ హిత జీవనశైలిని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని, వాతావరణంతోపాటు భూమి కలుషితం కాకుండా అందరూ కృషి చేయాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారథి, గుంటూరు ఒకటవ అదనప సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వై.గోపాలకృష్ణ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో బుధ వారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారధి మాట్లాడుతూ ఈ ఏడాది పర్యావరణ దినోత్సవం ప్రధాన థీమ్ అయిన 'మన భూమి - మన భవిష్యత్'ను ప్రతిఒక్కరూ గుర్తించాలని, భూమిని కాలుష్య రహితంగా ఉంచడంలో ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. పర్యావరణానికి మేలు చేసేవిధంగా జీవించాలని, ప్రకతి ప్రసాదించిన గాలి, నీరు, భూమి స్వచ్ఛతను కాపాడేలా కృషి చేయాలని కోరారు. మొక్కలు పెంచాలని, నీటి దుర్వినియోగాన్ని అరికట్టాలని, ధ్వని కాలుష్యాన్ని నియంత్రించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని కోరారు. ఇలా చేయడం ద్వారానే భూమిని సురక్షితంగా ఉంచి మన తదతంతర తరాలకు అందించగలమని చెప్పారు. వాతావరణం కాలుష్యకరంగా మారకుండా ఉంటేనే మనమూ ఆరోగ్యవంతంగా జీవించగలమనే విషయాన్ని అందరూ గుర్తించా లన్నారు. ఈ సందర్భంగా కోర్టు అవరణలో పలు రకాల పండ్ల మొక్కలను నాటారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ ఎం.నారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాసు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.అనురాధ, ఉపాధ్యక్షులు గౌరిశంకర్, ప్యానల్ అడ్వొకేట్ కట్టా కాళిదాసు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విజయకేతనం

భానుతేజ సాయి

ముఖేష్ చౌదరి

పవన్ కుమార్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నీట్ - 2024 ఫలితాల్లో శ్రీ చైతన్య విజయవాడ మెడికల్ విభాగంలో ఉత్తమ ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ ఎజిఎం మద్దినేని మురళీకృష్ణ అన్నారు. ఎం.జి.రోడ్డులోని శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రాంగణంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య విజయవాడ విభాగం నుండి ముగ్గురు విద్యార్థులు పి.పవన్ కుమార్ రెడ్డి, జి.భాను తేజసాయి, వి.ముఖేష్ చౌదరి 720 మార్కులకుగానూ 720 మార్కులు సాధించి ఆలిండియా మొదటి ర్యాంకు సాధించారని తెలిపారు. 715 మార్కులు ఆపైన 8 మంది విద్యార్థులు సాధించారన్నారు. 710 మార్కులు ఆపైన 17 మంది విద్యార్థులు, 705 మార్కులు ఆపైన 23 మంది విద్యార్థులు, 700 మార్కులు ఆపైన 35 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. శ్రీచైతన్య విజయవాడ విద్యార్థులు వివిధ కేటగిరిలో 1500కుపైగా మెడికల్ సీటుల కైవశం చేసుకోబోతున్నారని తెలిపారు. ఈ విజయానికి కారణం శ్రీ చైతన్యలోని వైద్య, ఎలైట్, ఎయిమ్స్ ఎస్60, ఎంపిఎల్ ప్రోగ్రామ్‌లు వల్లనే సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల యజామాన్యం అభినందించారు. విజయంలో ముఖ్యపాత్ర పోషించిన అధ్యాపక, సిబ్బందికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు

దుర్గగుడి కళావేదికపై కూచిపూడి నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గగుడి మహామండపం ఆరో అంతస్తులో ధర్మపథంలో భాగంగా బుధవారం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు పలువురిని అలరించాయి. శ్రీ అమ్మవారి కొండపైన ధర్మపదం వేదిక వద్ద మహాదేవ్ కూచిపూడి నాట్య క్షేత్రం, గుంటూరు వారిచే మామిడాల పావని (నృత్య గురువు) శిష్య బృందంచే కూచిపూడి నృత్యప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ విఘ్న రాజం భజే, .త్రినేత్రం, జనుత శబ్దం, బ్రహ్మాంజ, రుక్మిణి ప్రవేశం, వినాయక కౌత్వం, భో శంభో, నాట్యహేల, ఆలోకాయే శ్రీ బాలకృష్ణం, కొలువై ఉన్నదే, అదిగో అల్లదిగో, మహిషాసుర మర్దిని వంటి నత్య ప్రదర్శనలకు చిన్నారులు సోనిక, తన్వీ, జ్యోత్స్నిక, హరిణి, హేమ, వివిక్త, లాస్య, దుర్గా మరియు జయలక్ష్మిలు చేసిన కూచిపూడి నృత్యాలు చూపరులను కట్టిపడేశాయి. ఈ కార్యక్రమంలో అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన పలువురు యాత్రికులు తిలకించారు. అనంతరం ఆలయ అధికారులు నాట్య గురువు ఎం.పావని, శిష్య బృందానికి అమ్మవారి దర్శనం కల్పించి, అమ్మవారి ప్రసాదం, చిత్రపటం అందజేసి అభినందించారు.

నీట్ - 2024 ప్రవేశ పరీక్షలో

శారద విద్యార్థులకు జాతీయ స్థాయి ర్యాంకులు

ఇందురెడ్డి

కార్తీక్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నీట్ - 2024 ప్రవేశ పరీక్షా పలితాలలో మొగల్‌రాజపురంలోని శారద విద్యా సంస్థల విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారని శారద విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు అన్నారు. మొగల్‌రాజపురంలోని కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యాసంస్థలకు చెందిన సీనియర్ బైపిసి విద్యార్థులు జాతీయస్థాయిలో యు.నాగపవన్ 656, వి.తోరణ్ కార్తీక్ 632, పి.ఇందురెడ్డి 621, పి.రమ్య నాగసాయి 606, ఆర్.సింధుసిరి 602 వంటి మంచి మార్కులు సాధించారని తెలిపారు. తమ విద్యా సంస్థలకు చెందిన 150 మంది విద్యార్థులు నీట్ - 2024 ప్రవేశ పరక్ష వ్రాయగా 75 మంది సీటు సాధించే మార్కులు సాధించారని తెలిపారు. తక్కువ మందితోనే ఇటు రాష్ట్రస్థాయిలోనే కాకుండా అటు జాతీయ స్థాయిలో కూడా ఇంత మంచి ఫలితాలను సాధించడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంతటి మంచి మార్కులు సాధించడానికి చక్కని ప్రణాళిక, అధ్యాపకుల సలహాలు సూచనలు, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందని తెలిపారు. విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి మాట్లాడుతూ 150 మంది సాధారణ విద్యార్థులలో 75 మంది నీట్ - 2024 ప్రవేశ పరీక్షా

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

నాగపవన్

రమ్య

సింధు

ఫలితాలలో మంచి మార్కులు సాధించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పరిమితమైన విద్యార్థులతో ఇంత మంచి ఫలితాలు సాధించారని అంతేకాక తమ కళాశాల పూర్వ విద్యార్థులు తమ తల్లిదండ్రుల కోరిక మేరకు తాము అనుకున్న మెడికల్ కలాశాలల్లోనే సీటుసాధించే విధంగా మంచి మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అడ్వైజర్ ఈ.ఎస్.ఆర్.కె. ప్రసాద్, జనరల్ మేనేజర్ జి.వి.రావు విద్యార్థులను అభినందించారు.

లేఖన ప్రతిభ

ప్రజాశక్తి - నందిగామ : నీట్ 2024 విడుదలైన ఫలితాల్లో నందిగామ చెందిన చుండూరు లేఖనా చౌదరి ఆల్ ఇండియా స్థాయిలో 720 మార్కులకు 700 మార్కులతో ఓపెన్ కేటగిరీలో 1799 ర్యాంకు సాధించింది. లేఖన, నందిగామ సిపిఐ నాయకులు చుండూరు సుబ్బారావు మనవరాలు లేఖన విజయవాడ శ్రీ చైతన్య కళాశాల లో చదివి మ్నొదటి ప్రయత్నంలోనే ఆల్ ఇండియా స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించటం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, నందిగామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ లేఖనాను అభినందించారు.

ఆలిండియా చెస్ టోర్నీలో నిశ్చల్ ప్రతిభ

అభినందించిన సెయింట్ జాన్స్ స్కూల్ యాజమాన్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇటీవల జరిగిన ఆలిండియా అండర్ -15 చిల్డ్రన్స్ చెస్ టోర్నమెంట్‌లో గుణదల సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి తల్లా నిశ్చల్ అద్భుత ప్రతిభ కనపరచి విజేతగా నిలిచాడని స్కూల్ చెస్ కోచ్ టి.నరేష్ తెలిపారు. బుధవారం పాఠశాల ఆవరణలో నిశ్చల్ అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్.తరుణ్ చెస్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన నిశ్చల్‌ను అభినందించారు. నిశ్చల్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగానలి చెస్‌లో అగ్రభాగాన ఉండాలని పేర్కొన్నారు. తమ విద్యా సంస్థ చదువుతో పాటు క్రీడలు అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. తమ విద్యార్థులు వివిధ ఆటల పోటీల్లో మంచి ప్రతిభ కనపరుస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో జూన్ 1న జరిగిన చెస్ టోర్నమెంట్‌లో నిశ్చల్ 8 పాయింట్లకుగానూ 7.5 పాయింట్లు సాధించి ప్రతిభ కనపరచానడి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

బిసిలను ఆదరించని మైలవరం

ప్రజాశక్తి మైలవరం : మైలవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు అత్యధిక సార్లు కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారే గెలిచారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 15 సార్లు ఎన్నికలు జరగక ప్రతి ఎన్నికల్లోనూ అదే సామాజిక వర్గానికి చెందిన నాయకులు గెలుపొందారు. నియోజకవర్గంలో బీసీలు అత్యధికంగా ఉన్నారు. మొట్టమొదటిసారిగా 2014లో జగన్మోహన్ రెడ్డి ఓసి అభ్యర్థిని కాదని మైలవరం నుండి బీసీలకు అవకాశం కల్పించారు. టిడిపి తరపున పోటీ చేసిన దేవినేని ఉమామహేశ్వరరావు చేతిలో జోగి రమేష్ ఓటమి చెందారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసిపి టిడిపి నుండి ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు పోటీ చేయగా దేవినేని ఉమామహేశ్వరరావుపై వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గెలుపొందారు. 2024లో జరిగిన ఎన్నికల్లో మరల జగన్ ఓసి అభ్యర్థులను కాదని బీసీలకు కేటాయించారు. నియోజకవర్గంలో 1,30,000 వేలకు పైచిలుకు బిసి ఓటర్లు ఉన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని జగన్ మరోసారి మైలవరం జడ్పిటిసిగా గెలుపొందిన సర్నాల తిరుపతిరావును ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. టిడిపి తరపున పోటీ చేసిన వసంత వెంకట కృష్ణ

ప్రసాద్ సర్నాల తిరుపతిరావుపై 42 వేలకు పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు. మైలవరం నియోజకవర్గంలో ఓసి సామాజిక వర్గానికి చెందిన వారు తప్ప మరెవరు పోటీ చేసినా గెలవరని స్పష్టమవుతుంది. ఒక లక్ష 30 వేలకు పైచిలుకు బిసి ఓటర్లు ఉన్న విజయానికి చేరువలోకి రాలేకపోతున్నారు. మరొకసారి బీసీ అభ్యర్థి ఓటమితో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీసీల్లో అంతర్ మదనం మొదలైంది.

గోద్రెజ్ క్రీమ్‌లైన్ డైరీ ప్రొడక్ట్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో క్రీమ్‌లైన్ డైరీ ప్రొడక్ట్స్‌ను ప్రారంభించినట్లుసంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె.సుందరరావు తెలిపారు. బుధవారం ఉదయం నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో నూతన ఉత్పత్తులను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ గోద్రెజ్ వ్యవసాయ క్షేత్రం నుండి వినియోగదారులు ఇంటి వద్దకే తాజా పాలు అందించేలా ఫార్మ్ పాలను ఆవిష్కరించినట్లు తెలిపారు. గోద్రెజ్ మై ఫార్మ్ పాలను సంస్థ సొంత ఫార్మ్ నుండి సోర్స్ చేయబడి, పాశ్చ రైజ్డ్ చేయబడతాయని తెలిపారు. అధునాతన టెక్నాలజీతో ప్యాక్ చేయడం వల్ల సహజ సిద్ధమైన రుచి, పోషక విలువలను కోల్పోకుండా తాజాగా ఉంటాయన్నారు. ఈపాలన, తీయడం నుండి వినియోగ దారులకు చేర్చే, వరకు ప్రక్రియ అంతా ఆటోమేటెడ్‌గా రూపొందించారన్నారు. రానున్న కాలంలో మరిన్ని ఉత్పత్తులను తీసుకురానున్నట్లు తెలిపారు.

సోనీ యుఎల్టీ పవర్ సౌండ్ స్పీకర్లు విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సోనీ ఇండియా నుండి వైర్‌లెస్ స్పీకర్లు, నాయిస్ క్యాన్సలింగ్ హెడ్‌ఫోన్‌ల కొత్త సిరీస్‌ను విడుదల చేసినట్లు సంస్థ ఇన్‌ఛార్జి కె.కుమార్ తెలిపారు. ఎం.జి. రోడ్డులోని సోనీ షోరూమ్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వివరాలను తెలిపారు. సంగీత ప్రియుల కోసం రూపొందించబడిన ఈ సిరీస్, హృదయాన్ని కదలించేలా రూపొందించబడిన శక్తివంతమైన లోతైన ధ్వనిని ఉత్పత్తి చేస్తుందన్నారు. కొత్త శ్రేణిలో వైర్‌లెస్ స్పీకర్‌లు, యుఎల్టీ టవర్ 10, యు ఎల్టీ ఫీల్డ్ 7, వైర్‌లెస్ నాయిస్ క్యాన్సలింగ్ హెడ్‌ఫోన్లు మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. సిరీస్‌లోని అన్ని మోడళ్లలో యుఎల్టీబటన్ ఉంటుందన్నారు. ఒకటి లేదా విభిన్న సౌండ్ మోడ్‌లతో సంగీతాన్ని మెరుగుపరచడం ద్వారా తన సిగ్నేచర్ ధ్వని నాణ్యతను అందిస్తుందన్నారు.

అమెజాన్ క్రియేటర్ కనెక్ట్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అమెజాన్ ఆధ్వర్యంలో క్రియేటర్ యూనివర్శిటీ, క్రియేటర్ కనెక్ట్‌ను ప్రారంభించినట్లు సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. క్రియేటర్ యూనివర్శిటీ అనేది డైనమిక్ క్రియేటర్ ఎకానమీలో అభివృద్ధి చెంద డానికి అవసరమైన సాధనాలు, కంటెంట్‌ను సృష్టించేందుకు ఉపయోగ పడుతుందన్నారు. ప్రత్యేకంగా ప్రోగ్రామ్‌ను డిజైన్ చేస్తున్నామని తెలిపారు. అలాగే వనరుల ప్రత్యేక ఎంపిక ద్వారా అమెజాన్ మార్కెట్ ప్లేస్‌లో స్థిరమైన వ్యాపారాన్ని పెంపొం దించడానికి ఈప్రోగ్రామ్ ఉపయోగ పడుతుందన్నారు.

రైతుబజారుకు

'వైఎస్ఆర్' పేరు తొలగింపు

ప్రజాశక్తి - నందిగామ : ఎన్డీయే కూటమి గెలవడంతో నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య అనుచరులు బుధవారం నందిగామ రైతు బజార్ బోర్డుపై ఉన్న వైఎస్ఆర్ పేరు తొలగించారు. టిడిపి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

వైఎస్ఆర్ పేరు తొలగిస్తున్న టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.